**పత్రికా ప్రకటన**

**మీడియా బులెటిన్ నెం. 112**

**తేదీ: 09/04/2020 - 8:00 PM**

## నేటి కోవిడ్19 పాజిటివ్ కేసుల వివరాలు:

- రాష్ట్రంలో ఈరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు జరిగిన కోవిడ్19 పరీక్షల్లో ప్రకాశం లో 11, గుంటూరు లో 2 , తూర్పు గోదావరి మరియు కడప జిల్లాలో ఒక్కో కేసు నమోదయ్యాయి
- కొత్తగా నమోదైన 15 కేసుల తో కలిపి రాష్ట్రం లో మొత్తం కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య 363 కి పెరిగింది.
- చిత్తూరు జిల్లా లో ఈ రోజు ఒక కోవిడ్ పాజిటివ్ పేషెంట్ డిశ్చార్జ్ చేయబడ్డాడు. దీనితో డిశ్చార్జ్ అయిన వారి సంఖ్య 10 కి పెరిగింది.
- రాష్ట్రం లో ఈ రోజు కోవిడ్ వల్ల అనంతపూర్ మరియు గుంటూరు జిల్లాలో ఒక్కో మరణం నమోదైనట్లు ధృవీకరించబడింది.

## జిల్లాల వారి గా కోవిడ్19 పాజిటివ్ కేసుల సంఖ్య :

| S.No | District | Positive | Recovered & Discharged |
|---|---|---|---|
| 1 | Ananthapur | 13 | |
| 2 | Chittoor | 20 | 1 |
| 3 | East Godavari | 12 | 1 |
| 4 | Guntur | 51 | |
| 5 | Kadapa | 29 | |
| 6 | Krishna | 35 | 2 |
| 7 | Kurnool | 75 | |
| 8 | Nellore | 48 | 1 |
| 9 | Prakasam | 38 | 1 |
| 10 | Srikakulam | 0 | |
| 11 | Visakhapatnam | 20 | 4 |
| 12 | Vizianagaram | 0 | |
| 13 | West Godavari | 22 | |
| **Total** | | **363** | **10** |

**రాష్ట్రం లో కొత్తగా డిశ్చార్జ్ అయిన పేషెంట్ వివరాలు:**

- పేషెంట్ నం. 8 (పురుషుడు, 25 సం.): శ్రీ కాళహస్తి, చిత్తూరు జిల్లా కి చెందిన ఈ పేషెంట్ యు.కె నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చాడు. మార్చి 23 న కోవిడ్ వైరస్ లక్షణాల తో ఆస్పత్రి లో చేరాడు. ఈ రోజు జిజిహెచ్ ఎస్విఆర్ఆర్ తిరుపతి నుండి డిశ్చార్జ్ చేయబడ్డాడు. ఈ పేషెంట్ కు డాక్టర్ హరి కృష్ణ, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సుబ్బారావు మరియు పారామెడికల్ సిబ్బంది పర్యవేక్షణలో వైద్యుల బృందం చక్కటి సంరక్షణను, చికిత్సను అందించారు. ప్రోటోకాల్ ప్రకారం పేషెంట్ కు జరిపిన కోవిడ్ టెస్టుల లో మూడు సార్లు నెగటివ్ ఫలితం తేలడం తో ఈ రోజు డిశ్చార్జ్ చేయబడ్డాడు

**రాష్ట్రంలో నమోదైన మరణాల వివరాలు :**

- పురుషుడు, 70 సం. : అనంతపూర్ జిల్లా మనురేవు గ్రామానికి చెందిన ఈ పేషెంట్ 06.04.2020 న జిజిహెచ్ అనంతపురం కి రాగా కోవిడ్ వైరస్ లక్షణాలు ఉండటం తో 07.04.2020 న డాక్టర్ సాంపిల్ తీసుకున్నారు. ఈ పేషెంట్ అదే రోజున మరణించారు. ఈ పేషెంట్ సాంపిల్ 08.04.2020 న పాజిటివ్ గా నిర్ధారించారు.

- పురుషుడు, 45 సం. :గుంటూరు జిల్లా ఎన్ఆర్ పేటాకు చెందిన ఈ పేషెంట్ కి టిబి ఉన్నట్లు నిర్ధారణ అయింది. గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో 07.04.2020 న మధ్యాహ్నం 12.15 గంటలకు క్లిష్టమైన అనారోగ్య స్థితి లో చేరారు. పరిస్థితులను అంచనా వేసి డాక్టర్ లు అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, అతని పరిస్థితి ని పునరుద్ధరించలేకపోయారు. అదే రోజు మధ్యాహ్నం 02.15 గంటలకు మరణించినట్టు గా డాక్టర్ లు ధ్రువీకరించారు. ఈ పేషెంట్ కోవిడ్ సాంపిల్ పరీక్ష పాజిటివ్ గా తేలడం తో కోవిడ్ వల్ల మరణించినట్టు గా ధ్రువీకరించారు.

**-State Nodal Officer**